W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

6-6-2025



## సింగరేణి మెడికల్ బోర్డు అవకతవకల్లో మరో మహిళ?

రాజేశ్వరరావు ఇచ్చిన సమాచారం మేరకు మరి కొంత మంది యూనియన్ లీడర్లను, మధ్యవర్తులను అదుపు లోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గురు వారం ఉదయం రుద్రంపూర్ కు చెందిన ఒక మహిళను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

04



## మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్‌కు

# కేబినెట్ ఆమోదం

### కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు

ముఖ్యమంత్రి రేవంత్‌కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు

ప్రపంచ స్థాయిలో మారుమోగనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి

### ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం, మహా

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి పేరును ఖరారు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

09

## రైతుజీవితాన్ని దండగ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### పువ్వాడ అజయ్ తీవ్ర వ్యాఖ్యలు



రైతు సంక్షేమం పేరుతో మభ్యపెట్టి చివరికి రైతు కుటుంబాలనే బలి తీసుకుంటున్న ప్రభుత్వం వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు మాజీ మంత్రి డాక్టర్ పువ్వాడ అజయ్ కుమార్. ఇటీవల అప్పుల భారం తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డ పరిమిశెట్టి వీరబాబు అనే రైతు కుటుంబాన్ని గురువారం ఆయన సందర్శించి పరామర్శిం చారు.

10

## ఖమ్మంలో రోడ్డు ప్రమాదం

### తండ్రీకొడుకు దుర్మరణం




ఖమ్మం నగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు దుర్మం ణం చెందారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని దుబ్బతండకు చెందిన సర్పంచ్ అజ్మీరా బాల్య తన కుమారుడు అజ్మీరా సాయికుమార్‌తో కలిసి ద్విచక్రవాహనంపై ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు మీదుగా ప్రయాణించగా, వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది.

10

మహా పత్రిక
ANN తెలుగు

# హైకోర్టు ఆదేశాలకే తూట్లు!

## కమలాపురంలో ముదిరిన మట్టి మాఫియా

- మాఫియాకు బలంగా మారిన తాసిల్దార్ నిర్లక్ష్యం
- ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి కింద మట్టి దోపిడి
- న్యాయాన్ని నిందిస్తున్న నైజాం .. అధికారుల మౌనంతో మాఫియా జోరు





తెలంగాణ రాష్ట్రంలో భూ పరిరక్షణ కోసం హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు అమలు కావాల్సింది అధికార యంత్రాంగం ద్వారా. కానీ ముదిగొండ మండలంలోని ప్రభుత్వ భూమిలో జరుగుతున్న మట్టి మాఫియా ఆటలో ఆ ఉత్తర్వులు కాగితాలకే పరిమితమవుతున్న దుస్థితి కనిపిస్తోంది. హైకోర్టు స్పష్టమైన ఆదేశాలున్నా రెవెన్యూ అధికారులు చేతులు దులుపుతూ మట్టి తోలకాలను ప్రశాంతంగా కొనసాగించేందుకు అనుమతిస్తున్న వైనం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రజలు న్యాయాన్ని ఆశ్రయించగా, అధికారుల నిర్లక్ష్యం వల్ల మాఫియా బలం పుంజుకుంటున్న ఈ దృశ్యం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. ముదిగొండ పరిసరాల్లో విస్తరిస్తున్న ఈ మట్టి దోపిడీ, ప్రభుత్వ ఆదాయానికి కొండంత గండిగా మారుతోంది. ప్రజా ధనాన్ని దోచుకుంటున్న మాఫియాకు, న్యాయాన్ని పట్టించుకోని అధికారుల మౌనానికి సరైన బదులు చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పకతప్పదు. హైకోర్టు ఆదేశాలపై నీళ్లు చల్లుతూ, ప్రభుత్వ భూమిలో రెచ్చిపోయిన మట్టి మాఫియా...ముదిగొండ మండలంలో దాని జాడలు తీవ్ర సంచలనంగా మారాయి. రెవెన్యూ రికార్డుల ప్రకారం కమలాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 259లో ఉన్న 12 ఎకరాల 4 కుంటల భూమి ప్రభుత్వానికి చెందింది. కానీ ఆ భూమిని లక్ష్యంగా చేసుకున్న కొంతమంది మట్టిమాఫియా బృందాలు టిప్పర్లతో, ట్రాక్టర్లతో రాత్రింబవళ్లు తేడా లేకుండా తోలకాలు నిర్వహిస్తూ నిబంధనలను జల్లెడలా విసిరేశాయి.

ముదిగొండ, మహా

“

ఈ అక్రమతలపై గ్రామానికి చెందిన పాతకోటి పుల్లయ్య, కె. రామచంద్రం హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు నుంచి మట్టి తోలకాలు పూర్తిగా నిషేధించే స్పష్టమైన ఆదేశాలను తీసుకువచ్చారు. “ప్రభుత్వ భూమిలో మట్టి మాఫియా అడుగు పెట్టినా అరెస్ట్ చేయాలి” అనే ఆదేశాలు కూడ ఉన్నాయి. అయినా కూడా మాఫియా మట్టి రవాణా యధేచ్ఛగా కొనసాగుతుండటమే కాక, స్థానిక తహసీల్దార్ సునీత ఎలిజబెత్‌కు చేసిన ఫిర్యాదులు సైతం మట్టిలో కలుస్తున్నాయని బాధితులు వాపోతున్నారు.

## ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు...

“ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు. మేము కోర్టుకు వెళ్లిన తర్వాత కూడా అధికారుల వైఖరిలో మార్పు లేదు. ఈ నిర్లక్ష్యానికి ప్రభుత్వమే నష్టపోతోంది,” అని పుల్లయ్య, రామచంద్రం ఆవేదన వ్యక్తం చేశారు. వీరితోపాటు బొజ్జ లక్ష్మయ్య అనే గ్రామస్తుడూ మట్టి రవాణాపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ జోక్యం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ మట్టి మాఫియాకు అధికారులు సహకరిస్తున్నారా? అనే అనుమానాలు చుట్టుముట్టుతు న్నాయి. “అక్కడ ఎవరో ఫిర్యాదు చేస్తే తహసీల్దార్ స్పందించాలి కదా? కానీ చూస్తూ చూస్తూ మాఫియాను పెంచుతున్నారు. ఇది గమనించాల్సిన విషయమే,” అని గ్రామస్తులు మండిపడుతున్నారు.

## ఎత్తిపడుతున్న ప్రశ్నలు


హైకోర్టు ఆదేశాలను అమలు చేయడం ఎవరి బాధ్యత?
తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు చేపట్టలేదు?
మట్టి మాఫియాకు రాజకీయపరమైన ఆశ్రయం ఉందా?
రెవెన్యూ విభాగం ఎందుకు మౌనం పాటిస్తోంది?

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రజల న్యాయబద్ధమైన పోరాటాలను అధికారులు తక్కువచేస్తుంటే, న్యాయం అంటే సామాన్యులకు నశించిపోతున్న నమ్మకం గులాబీ కాగితంగా మారే ప్రమాదం ఉంది. ఈ దోపిడీని సమర్థంగా అడ్డుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, రాష్ట్ర స్థాయి పరిశీలన అధికారులదే.

## బాధితుల డిమాండ్లు

హైకోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలి
తాహశీల్దార్‌పై విచారణ చేపట్టాలి
ప్రభుత్వ భూమిలో మట్టి మాఫియాపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
మట్టి రవాణాకు సంబంధించి అనుమతుల పరిశీలన జరగాలి
జిల్లావ్యాప్తంగా ఇటువంటి అక్రమ రవాణాలపై ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి






## సీనియర్లను పక్కన పెట్టిన నిర్వాకం

కార్పొరేషన్ పరిధిలో ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లు, ఒక మేనేజర్ అర్హతలు, అనుభవంతో ఉన్నప్పటికీ వారికి బాధ్యతలు ఇవ్వకుండా తక్కువ స్థాయి ఉద్యోగికి అధికాధికారాలు అప్పగించడంపై ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇది సేవా నియమావళిని పూర్తిగా ధిక్కరించిన చర్యగా భావిస్తున్నారు. ప్రభుత్వ విభాగాల్లో "సినియారిటీ" అనే నిబంధన కేవలం చూపుపనికే మిగిలిపోయిందా? అన్న ప్రశ్నలు వస్తున్నాయి.

# ఖమ్మం కార్పొరేషన్లో అర్హతలేని అధికారి రాజ్యం!

**సీనియర్లను పక్కనబెట్టి టైపిస్ట్‌కు ఇంచార్జి బాధ్యతలు! అధికారుల కళ్ళ ముందే జరుగుతున్న నియమావకాసం!**

**ఖమ్మం, మహా:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో నిబంధనలు, అర్హతలు, క్రమశిక్షణ అన్నీ పెడచెవిన పెట్టి అధికార పదవుల దుర్వినియోగం స్పష్టంగా కనబడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఎష్టాబ్లిష్మెంట్ సెక్షన్ వంటి కీలక విభాగంలో అర్హతలు లేని ఒక టైపిస్ట్‌ను ఐదేళ్లుగా ఇంచార్జిగా కొనసాగిస్తూ, సీనియర్ ఉద్యోగుల హక్కులను సవాలక్ష రూపాలతో కొల్లగొట్టడం లాంటి చర్యలు అధికార యంత్రాంగంపై గంభీర ప్రశ్నలు వేసేలా ఉన్నాయి. జిపిఎఫ్, గ్రాడ్యుటీ పింఛన్ అనుమతుల విషయంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు విధ్వంసమైన అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మౌనం సంతరించుకోవడం వెనుక ఉన్న అసలు గుట్టు ఏమిటి? ఎవరి అంగీకారంతో ఈ అక్రమ వ్యవస్థ నడుస్తోంది? ప్రజాధనం, ఉద్యోగ హక్కులపై జరుగుతున్న ఈ దాడిని ఇప్పుడు ఛేదించకపోతే మరోసారి ప్రహసనంగా మారుతుంది. ఇప్పుడు వెలుగు చూస్తున్న ఉదంతం ఖమ్మం మున్సిపల్ వ్యవస్థలో సాగుతున్న లోపాలను బహిర్గతం చేస్తోంది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో బదిలీలు, బాధ్యతల కేటాయింపుల్లో ఒక క్లర్క్ (టైపిస్ట్) ఐదేళ్లుగా ఎష్టాబ్లిష్మెంట్ సెక్షన్‌కు ఇన్‌చార్జిగా కొనసాగుతుండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఏ విధమైన ప్రొమోషన్ లేకుండా, సర్వీస్ రూల్స్‌ను అతిక్రమించి ఒక మామూలు టైపిస్ట్‌కు కీలక బాధ్యతలు అప్పగించడంపై అధికారులు, కార్మిక సంఘాలు, మాజీ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అర్హతలేని ఉద్యోగికి అధిక బాధ్యతలు!

ఎష్టాబ్లిష్మెంట్ సెక్షన్ అంటే ఉద్యోగ నియామకాల నుంచి పదోన్నతులు, జిపిఎఫ్, గ్రాడ్యుటీ, పెన్షన్ తదితర అన్ని సేవా లాభాల నిర్ధారణకు కీలకమైన విభాగం. ఇక్కడ పనితీరు అనేది ఉద్యోగుల జీవితాలతో నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అలాంటి విభాగానికి కనీసం సీనియర్ అసిస్టెంట్ స్థాయిలో అధికారిని నియమించాల్సిన అవసరం ఉన్నా, అర్హతలు లేని ఒక టైపిస్ట్‌ను ఇంచార్జిగా ఉంచడాన్ని ఉద్యోగ సంఘాలు "పదవుల మోసం"గా అభివర్ణిస్తున్నాయి.

### జిపిఎఫ్, గ్రాడ్యుటీ వాయిదాలు బాధితుల రోదనలు..

గత ఐదేళ్లుగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులు జిపిఎఫ్, గ్రాడ్యుటీ లాభాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కో ఫైలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండిపోవడం, సరైన ప్రాసెసింగ్ లేకపోవడం, అధికారుల సమయస్ఫూర్తి లోపించడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. దీని వెనుక ఎష్టాబ్లిష్మెంట్ విభాగంలో అనుభవ రాహిత్యం, పద్ధతిలేని పని విధానం ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు.

### అధికారుల నిష్క్రియత వెనుక గుట్టేమిటి?

అర్హతలు లేని ఉద్యోగికి ఐదేళ్లుగా బాధ్యతలు అప్పగించి కొనసాగించడాన్ని "సాధారణ"మని కక్షపూరితంగా చూడని ఉన్నతాధికారులు ఏమిటి చెబుతున్నారు? ఈ అంశాన్ని లెక్కచేయకుండా మౌనం పాటించడంలో వారి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమాన్ని చూస్తూ ఊరుకోడమా, లేక దానిని సమర్థించడం ద్వారా సహకరించడమా? అన్నది ప్రజలకు స్పష్టమైన సమాధానాలు కావాల్సిన అంశంగా మారింది.

### అంతర్గత విచారణ అవసరం

ఈ వ్యవహారంపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యతల్ని అనర్హుల నుండి తిసివేసి అర్హులైన అధికారులకు అప్పగించాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఉద్యోగుల న్యాయ హక్కుల్ని ఖాతరు చేయకుండా అధికారుల ఇష్టారాజ్యాన్ని కొనసాగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. దీనిపై కార్పొరేషన్ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ తక్షణమే స్పందించాలి.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం

**ఖమ్మం, మహా:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదన కార్యక్రమాన్ని ప్రారంభించింది. (దనయ్యగూడెం) డంపింగ్ యార్డ్ వద్ద భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇదివరకు చాలా సంవత్సరాలుగా చెత్తతో నిండిపోయిన ఈ ప్రదేశాన్ని బయో మైనింగ్ ద్వారా శుభ్రపరచి పచ్చదన పరిసరంగా మారుస్తున్నారు. ఈ ప్రక్షాళనలో భాగంగా, డంపింగ్ యార్డ్ ముందుభాగంలో 10 ఎకరాల భూమిని పచ్చని ప్రదేశంగా అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్ శ్రీమతి పునుకోలు నీరజ , మునిసిపల్ కమిషనర్ శ్రీ అభిషేక్ ఆగస్త్య, ఉద్యాన అధికారి శ్రీమతి రాధిక , పర్యావరణ ఇంజినీర్, టిఎంసి సుజాత ,డిఎంసి సుజాత , శానిటేషన్ సూపర్వైజర్ శ్రీ సంబయ్య , గార్డెన్స్ సిబ్బంది సిబ్బంది, మేప్మా సభ్యులు, శానిటేషన్ కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఖమ్మం నగరంలో సుస్థిర అభివృద్ధికి పర్యావరణ పునరుద్ధరణకు దోహదపడుతుంది. ఇది వ్యర్థ భూమిని హరిత సంపదగా మార్చిన గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది మేయర్ , కమిషనర్ తెలియజేశారు

## జూలూరుపాడు ఉపమార్కెటును శాశ్వత మార్కెటుగా ఏర్పాటు చేయాలి



**జూలూరుపాడు, జూన్ 5 (మహా):** జూలూరుపాడు ఉపమార్కెటును శాశ్వత మార్కెట్గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా భానోతు.ధర్మ , గుండెపినేని వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, రోకటి బాబు , బొల్లం లక్ష్మయ్య లకావత్ నాగేశ్వరావు, మూడు చిట్టిబాబు, షేక్ నాగుల మీర, బానోతు రాంబాబు, తోటకూరి నరేష్ పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు లో గత 20 సంవత్సరాల నుండి ఉప మార్కెట్గా అనేక పోరాటాల వల్ల ఏర్పడినందున, ఈ మార్కెట్లో రైతాంగానికి అందుబాటులో వారి పంటను అమ్ముకోటానికి అనుకూలమైన సెంటర్ అని వారన్నారు. ఈ మార్కెట్లో అనేకమంది కార్మికులు గుమస్తాలు , వ్యాపార వర్గాలు జీవిస్తున్నారని, ఈ మార్కెటు క్రయవిక్రయాల్లో ప్రభుత్వానికి సెస్ రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని వారు అన్నారు. ఈ ఉపమార్గటను శాశ్వత మార్కెట్ చేయాలని గత కొంతకాలంగా వివిధ రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక దపాలుగా అనేక రూపాలలో అనేక పోరాటాలు నిర్వహించి ప్రజాప్రతినిధులకు అధికారులకు ఈ మార్కెట్ సమస్య మీద వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని, అయినా ఈ మార్కెట్ను శాశ్వత మార్కెటు ఏర్పాటు చేయటంలో ప్రభుత్వ అధికారులు పాలకులు విఫలం చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్కెటు ఏర్పాటుకు రెవెన్యూ వారు 11 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ ఈనాటికీ ఆదాయం వస్తున్న అభివృద్ధి నోచుకోవటం లేదని వారు ఆవేద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాళ్ళూరి లక్ష్మయ్య ఎల్లంకి మధు, లింగాల వీరభద్రం, తోటకూర నరేష్, ఎస్.కె చాంద్ పాషా, చలమల నరసింహారావు, మేస్త్రి గత్తం బాబురావు, పోతురాజుబోడయ్య, పప్పుల జాను, పండు, ఇల్లంగి సుందర్ రావు, బాబు, శీను తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెంలో ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మహా):** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న గ్రీన్ ర్యాలీని సింగరేణి మహిళా కళాశాల నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మరియు కొత్తగూడెం బస్టాండ్ మీదుగా ఐ.ఎం.ఏ హాల్ వరకు నిర్వహించారు. ఈ యొక్క ర్యాలీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, మరియు పర్యావరణ ఇంజనీర్ బి రవీందర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, కొత్తగూడెం ప్రాంతీయ కార్యాలయం వారి ఆధ్వర్యంలో క్యాప్స్ మరియు నారసంచులను విడుదల చేసి ర్యాలీలో పాల్గొన్న వారందరికీ పంచడంతోపాటు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీలో కేటీపీస్ మరియు సింగరేణి ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర ఉమ్మడి జిల్లా పరిశ్రమల ప్రతినిధులు, సింగరేణి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ ఇంజనీర్ బి. రవీందర్, నారసంచులను విడుదల చేసి కార్యక్రమంలో పాల్గొన్న వారికి పంపిణీ చేసారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కొత్తగూడెం వారి తరపున బి. రవీందర్, పర్యావరణ ఇంజనీర్, సి హెచ్. అజయ్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గన్నారు.

## సింగరేణి మెడికల్ బోర్డు అవకతవకల్లో పోలీసులు అదుపులో మరో మహిళ?

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మహా):** సింగరేణి వ్యాప్తంగా జరిగిన మెడికల్ బోర్డు అవకతవకల్లో అవినీతికి పాల్పడిన వారిపై ఉచ్చు బిగుసుకుంటోంది. కొద్దికాలం క్రితం సింగరేణిలో పనిచేస్తున్న డ్రైవర్ రాజేశ్వరరావుని అవినీతి నిరోధక శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ కు పంపించిన సంగతి పాఠకులకు విదితమే. రాజేశ్వరరావు ఇచ్చిన సమాచారం మేరకు మరి కొంతమంది యూనియన్ లీడర్లను, మధ్యవర్తులను అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం రుద్రంపూర్ కు చెందిన ఒక మహిళను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సదరు మహిళని విచారణ నిమిత్తం ఖమ్మం తరలించినట్లు తెలుస్తోంది. ఈ మహిళ మెడికల్ బోర్డులో జరిగిన మెడికల్ ఇన్వాలిడేషన్ లలో పదుల సంఖ్యలో కార్మికుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసినట్లు చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు జరిగిన మెడికల్ బోర్డు కేసులలో కొత్తగూడెం కేంద్రంగా ఈ తతంగం మొత్తం నడిచినట్లు కార్మిక వర్గాలు చర్చించుకుంటున్నారు. ఇక తమ వంతు ఎప్పుడు వస్తుందో అని కొందరు సింగరేణి యూనియన్ లీడర్ల, బ్రోకర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు తమ ఇళ్ల పై ఎప్పుడు దాడి చేస్తారోనని, ఎప్పుడు అదుపులోకి తీసుకుంటారోనని క్షణక్షణం మెడికల్ మాఫియా అవినీతిపరులు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి విజిలెన్స్ అధికారులు, ఏసీబీ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి అవినీతిపరులను అదుపులోకి తీసుకొని మెడికల్ బోర్డు మాఫియాని సమూలంగా తొలగించి ప్రక్షాళన చేస్తారని కార్మికులు, కార్మికుల కుటుంబాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# ఇల్లు కల నిజమైన రోజు

**సింగరేణిలో గృహప్రవేశాలు... | ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన**

- ముత్యాలమ్మ గుడి ప్రతిష్ఠతో శుభవాతావరణం
- సింగరేణి బ్లాస్టింగ్ బాధితుల క్షేమమే లక్ష్యం
- కిష్టారం, కాకర్లపల్లిలో మట్టా ఎమ్మెల్యే దంపతుల పర్యటన





**సత్తుపల్లి , మహా:** సత్తుపల్లి నియోజకవర్గం ప్రజల జీవితాల్లో గురువారం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది. పాలకుల హామీ కేవలం మాటలకే పరిమితం కాదని, కార్యరూపంలో చూపించాలంటే మట్టా రాగమయి వంటి ప్రజా ప్రతినిధులు అవసరం అని ప్రజలు భావిస్తున్నారు. గురువారం జరిగిన సింగరేణి హౌసింగ్ గృహప్రవేశ కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన, కాకర్లపల్లిలో ముత్యాలమ్మ దేవాలయ ప్రతిష్ఠ ఇవన్నీ కలిపి ఒక పండుగలా మారాయి. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గుడి, బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామస్తుల మధ్య మట్టా రాగమయి, దయానంద్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. గ్రామస్థుల దేవతల పట్ల గల భక్తిని గౌరవిస్తూ ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ "సాంప్రదాయాలను నిలబెట్టుకోవడమే మన సంస్కృతిని కాపాడటానికి బలమైన మార్గం. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామాభివృద్ధి కలుగుతుందని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమాలలో సింగరేణి జి ఎం, ఇతర అధికారులు, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి, కిష్టారం గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సింగరేణి బ్లాస్టింగ్ బాధితుల క్షేమమే లక్ష్యం

కిష్టారం గ్రామంలో సింగరేణి బ్లాస్టింగ్ కారణంగా పగిలిపోయిన ఇళ్ల బాధితులకు నూతనంగా నిర్మించిన గృహాల గృహప్రవేశం ఈరోజు ఘనంగా జరిగింది. అప్పుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , వారి భర్త డాక్టర్ మట్టా దయానంద్ వ్యక్తిగతంగా హాజరై బాధిత కుటుంబాలకు పాలు పొంగించారు. ప్రజల ఆవేదనకు దన్నుగా నిలిచిన వారిద్దరూ, రాష్ట్రంలో ప్రజావ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలపరిచారు.

### పది సంవత్సరాల కల నెరవేర్చిన రేవంత్ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన నాటినుంచి పేదల ఇల్లు కలను నిజం చేస్తామన్న హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద, కిష్టారం గ్రామంలో శంకుస్థాపన ఘనంగా నిర్వహించబడింది. మట్టా దంపతులు బొమ్మ పూజలు నిర్వహించి పథకం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మట్టా రాగమయి మాట్లాడుతూ "పది సంవత్సరాల తర్వాత పేదింటి కలను సాకారం చేసిన రేవంత్ రెడ్డి కి, మంత్రి బట్టి విక్రమార్క కి, పొంగులేటి కి, తుమ్మల నాగేశ్వరరావు లకు, మన ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం."




# మోడీ 11ఏళ్ల పాలనలో దేశం ఎంతో సాధించింది

## మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం

- బిజెపి రాష్ట్ర కోశాధికారి , జాగృతి ఇండస్ట్రీస్ ఛైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి
- భవిష్యత్ కార్యాచరణపై బిజెపి కార్యశాల.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నెల్లూరి

**ఖమ్మం, మహా:** నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో దేశం ఎంతో సాధించిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి, జాగృతి ఇండస్ట్రీస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. నరేంద్రమోడీ ప్రధానిగా పదవి స్వీకరించి 11ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలోని హెూటల్ మనర్వాగ్రాండ్‌లో ఆ పార్టీ జిల్లా కార్యశాల(స్టడీ సర్కిల్) గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జాగృతి ఇండస్ట్రీస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యశాలకు హాజరైన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలను అమలు చేసిందని, దాంతో పాటు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో మోడీ తీసుకున్న నిర్ణయాలతో ప్రపంచదేశాల చూపు భారత్‌వైపు పడిరదన్నారు. కరోనా నియంత్రణలో మోడీ సాధించిన విజయం అద్వితీయమని, అటువంటి మహనీయుడు మనదేశ ప్రధానిగా ఉండటం గర్వనీయమని కొనియాడారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. ముఖ్యంగా మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ పేరుతో వీరోచిత యుద్ధాన్ని ప్రకటించి పాకిస్తాన్‌లాంటి ఉగ్రదేశాలను కట్టడి చేయడంలో మోడీ నిర్ణయానికి ప్రపంచ దేశాలు షల్యూట్ కొట్టాయని పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి ప్రమాణస్వీకారం చేసి నేటి 11ఏళ్లు పూర్తయిందని, దాంతో పాటు జూన్5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15 వరకు బిజెపి కార్యకర్తలు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. జూన్ 10%-%11 తేదీల్లో నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనలో సాధించిన విజయాలపై ప్రొఫెషనల్ మీట్లు, ఎగ్జిబిషన్లు నిర్వహించడంతో పాటు, 12, 14 జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సంకల్ప సభలు నిర్వహించాలని సూచించారు. జూన్ 23న దివంగత డా? శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ నిర్వహించాలని నాటి నుండి జూల్కె 6 వరకు జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం 11 మొక్కలు నాటి పర్యావరణ పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఎమర్జెన్సీ నిర్వహించి కోట్లాది మందిని ఇబ్బందులకు గురి చేసిన ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలను గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్‌ను ఎండగట్టే కార్యక్రమాన్ని చేపట్టాలని, తద్వారా కాంగ్రెస్ వలన దేశ ప్రజలు పడ్డ ఇబ్బందులను సమాజానికి తెలియపరచాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యశాఖలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంటేలా విద్యాసాగర్, కూసంపూడి రవీందర్, శీలం పాపారావు, ఈవీ.రమేష్, నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య యాదవ్, శ్యాం రాథోడ్, బిజెపి మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాబోయేది బిజెపి ప్రభుత్వమే

జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి విజయదుందిబి మోగిస్తుందని ఆపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీఆర్ ఎస్, కాంగ్రెస్ ల పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఇటీవల ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో దేశ ప్రజలకి బిజెపి పట్ల నమ్మకం పెరిగిందని అన్నారు. నరేంద్రమోడీ 11ఏళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలను ప్రజలకు తెలియపరచడం ద్వారా పార్టీ పటిష్టతకు కృషి చేయలని పిలుపినిచ్చారు. తెలంగాణలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో బిజెపి శ్రేణులు వికసిత భారత్ కోసం మోడీ చేస్తున్న కృషిని సమాజానికి తెలియపరచాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే అందుకు పునాది కావాలని ఆకాంక్షించారు.

# ఎర్రబోడులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఎర్రబోడులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురువారం అంద చేశారు. ఎర్రబోడు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎర్రబోడు గ్రామపంచాయతీలో రాజకీయాలకు అతీతంగా పేదల్కెన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పథకాలను అందిస్తూ అదర్శంగా నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులది ఇది మొదటి జాబితా మాత్రమేనని, అర్హుల్కెన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయటం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. ఇదే ఐక్యతతో అభివృద్ధిలో ఆదర్శంగా నిలవటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సోసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్యా వెంకన్న, బోజడ్ల వెంకట్రావు, తమ్మిశెట్టి యాలాద్రి, కొండ జ్యోతిబాసు, కనికరపు నాగయ్య, గాదె ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైపరీత్యాలను సమిష్టిగా ఎదుర్కొవాలి



**కారేపల్లి, మహా:** ప్రకృతి వైపరీత్యాలను సమిష్టిగా ఎదుర్కొవాలని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు అన్నారు. ప్రకృతి వైపరీత్యాల నివారణ చర్యలపై గురువారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం జరిగింది. ఈసమావేశంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వరదల తీవ్రతను అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తత చేయాలని కోరారు. రహదారులపై ప్రవహాల పట్ల జాగృత వహించాలని ఆ మార్గంలో రాక పోకలను నియంత్రించాల్సి ఉంటుందన్నారు. ఇండ్లలోకి నీరు చేరితే ఆ భాదితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వరదల నివారణ, వాటిని ఎదుర్కొవటానికి తీసుకోవల్సిన చర్యలపై ప్రత్యేక ప్రణాళికతయారు చేసుకోవాలని గ్రామస్థాయి అధికారులను సూచించారు. మండల స్థాయి నుండి క్రింది స్థాయి వరకు సోషల్ మీడియా గ్రూపును ఏర్పాటు చేసి వాటి ద్వారా సమచారం ఇవ్వటం, అధికారులు ఇచ్చిన సూచనలు పాటించటం చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రకృతి వైపరీత్యాల నివారణకు కమిటీలు వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జీ.సురేందర్, తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, మండలవైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్, పశువైద్యాధికారి ఎం.ఉపేందర్, ఏబీ ఏఈ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ



**కారేపల్లి, మహా:** అడవుల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బీ.శ్రీనివాసరెడ్డి అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురు వారం నిర్వహించారు. ఈసం దర్భంగా కారేపల్లి రేంజ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో మాట్లాడుతూ అడవులు, వినాశనం, పెరిగిన ప్లాస్టిక్ వినియోగంతో కాలుష్యపెరిగిపోతుందన్నారు. మొక్కలు నాటటం చేయాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ గుడ్డ సంచులు, స్టీల్, కాపర్, గాజు వంటి రిసైల్డ్ మెటీరియల్స్ వస్తువులను వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఆయేషా ఖుద్దోసియా, ఎఫ్ఎస్‌వో లు చక్రవర్తి, శిల్ప, వీరభద్రం, ఎఫ్‌బీవో లు అఫ్జల్, చందర్, వీరన్న, రమేష్, పద్మ, బాపయ్య, ఉషా, పుష్పలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
6-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అర్బన్ మలేరియా సిబ్బంది విధుల్ని పరిశీలించిన డిఎంహెచ్ఓ



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం అర్బన్ లోని మునిసిపాలిటీ ఆఫీస్ లోగల అర్బన్ మలేరియ స్కీం లో పనిచేస్తున్న సిబ్బంది విధుల్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆకస్మికంగా సంధర్శించారు. సిబ్బంది అటెండన్స్ పరిశీలించి హెల్త్ ఇన్స్పెక్టర్ మహ్మద్ మన్నన్, హెల్త్ అసిస్టెంట్ హరీష్, ఫీల్డ్ వర్కర్ రామకృషలతో కలిసి క్షేత్రస్థాయిలో అర్బన్ మలేరియ సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలించారు. రోటరీ నగర్,లెనిన్ నగర్, సారధినగర్ ఏరియాలలోని మురికి కాలవలలో ఆంటీ లార్వల్ స్ప్రే ఆక్టివిటిని పరిశీలించారు. మురికి కాలవలు కూడా శుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారం లేకుండా చూడాలనే, వీధులన్నీ శుభ్రంగా వుండాలని, ప్రజల భాగస్వామ్యంతో వారి ఇంటి పరిసరాలలో నీరు నిలవలేకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, విరిగిపోయిన బకెట్లు, కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలలో నిర్లక్ష్యంగా వదిలేయకుండా చెత్త కుప్పల్లో పడేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు, నీటితొట్ల మీద మూతలు పెట్టాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని, దోమతెరలను వాడాలని, ఓపెన్ ప్లాట్స్ లలో చెత్త వేయవద్దని,దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వచ్చినవారికి వెంటనే రక్తపూతలు సేకరించి మలేరియ, డెంగీ పాజిటివ్ గా నమోదైతే వెంటనే చికిత్స మొదలు పెట్టి ప్రతిరోజు పేషంట్ ను పరిశీలించాలని, పాజిటివ్ కేసు నమోదైన ఇంటిలో, మరియు ఆ ఇంటి పరిసరాలలో ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రే చేయించి ఇతరులకు దోమకాటు ద్వారా వ్యాధులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో అందరూ క్షేత్రస్థాయిల్లో ఉండి విధుల్ని నిర్వర్తించాలని, కీటక జనీత వ్యాధులపట్ల అవగాహన కల్పించి ప్రజలను ఆరోగ్యంగా కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

# ఫార్మసి ఆఫీసర్ల సంబరాలు



**ఖమ్మం సిటీ, మహా:** ఐ.డి.ఓ.సి. ప్రాంగణం లోని స్ఫూర్తి కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫార్మసి ఆఫీసర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫార్మాసిస్టులను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గేజిట్ ద్వారా హెూదా నామీనిక్లేచర్ మార్పు 'ఫార్మసి ఆఫీసర్ ' గా మార్చిన సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫార్మసి ఆఫీసర్ల ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 'ఫార్మసీ ఆఫీసర్ల సంబరాల ' కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి విచ్చేసి ఫార్మసి ఆఫీసర్లకు అభినందనలు తెలియజేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మహా):** కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయ ఆవరణలో గురువారం"ప్రపంచ పర్యావరణ దినోత్సవ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ , ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ముగింపు పలుకుదాం " అనే నినాదం తో ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసారు . అలాగే సింగరేణి సంస్థ వనమహెూత్సవం కార్యక్రమం ద్వారా అనేక మొక్కలను నాటడం జరుగుతుందని తద్వారా వాతావరణ కాలుష్యాని తగ్గించి, వాతావరణం సమతుల్యానికి తోడ్పాటు కలుగుతుందని తెలియజేశారు.

# ప్రకృతిని రక్షిద్దాం..

# భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మహా):** ప్రకృతిని రక్షించి, భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటి అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని సంరక్షించడమే నేటి తరానికి గొప్ప బాధ్యతని ఆయన పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన అన్నారు. మానవ మనుగడ సజావుగా సాగాలంటే ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పర్యావరణంపై శ్రద్ధ చూపడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు పర్యావరణ దినోత్సవ ర్యాలీను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే నినాదాలు, ఫ్లెక్సీలు ప్రదర్శించబడ్డాయి. ఈ ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జె. గోపిక్రిష్ణ, వన్ టౌన్ సిఐ కరుణాకర్, పీ.పీలు, ఏ.పీ.పీలు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, పోలీసు అధికారులు, ఏ.వోలు మోహన్ దాస్, జె.కిరణ్ కుమార్, కోర్టు సిబ్బంది రామిశెట్టి రమేష్, మీనా కుమారి, నాజర్ మల్లికార్జున్, లగడపాటి సురేష్, ధికొండ రవికుమార్, రామకృష్ణ, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# నూతనకల్లు గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ పంపిణీ



**తల్లాడ, జూన్, 05( మహా):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన శెట్టిపల్లి సందీప్ ఆ గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందించారు. తన తండ్రి శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గత ఏడాది క్రితం క్రితం మృతి చెందారు. గురువారం ఆయన ప్రధమ వర్ధంతి సందర్భంగా సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ పంచాయతీకి అందించారు. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేశుల రవి, నల్లజాల శ్రీనివాసరావు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీకాంత్, చారి, చెరుకూరి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్‌లు నిర్వహించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మహా):** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఏబిసిడి డ్రైవ్, భూభారతి రెవెన్యూ సదస్సులు, బక్రీద్ పండుగ ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా, బడిబాట గ్రామసభల నిర్వహణ మరియు వనమహోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఏబిసిడి డ్రైవ్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.




**ఏ - అజోల్లా పెంపకం :** పశువులకు పోషకాహారం అందించేందుకు అజోల్లా సాగు ప్రోత్సహించాలని దీనికి గాను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ ఇంటి వద్దనే నిరుపయోగంగా ఉన్న డ్రమ్ములు, ట్యాంకులలో అజోల్ల సాగు చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

**బి - బయోచార్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బయోచార్ తయారు చేసి వ్యవసాయంలో ఉపయోగించడం ద్వారా మట్టిలో జీవన సారాన్ని పెంచి, అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

**సి - కంపోస్టింగ్ :** మట్టి ద్వారా ఇటుకలు తయారీ పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఐదు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా ఐదు యంత్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టితో ఇటుకలు తయారుచేసి ప్రహరీ గోడలు నిర్మించే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

**డి - డిగ్గింగ్ సోక్ పిట్ :** అన్ని ప్రధాన రహదారులు మరియు కార్యాలయాలలో రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీరు నిల్వకుండా ప్రతి చోటా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**ఎ ఫ్ - ఫామ్ పాండ్స్ :** జిల్లావ్యాప్తంగా ప్రతి వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్స్ నిర్మించాలని, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి మొదటి అడుగుగా ఈ ఫామ్ పౌండ్స్ ఉపయోగపడతాయన్నారు. భూభారతి రెవెన్యూ **సదస్సులు :** వివిధ రకాల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతుల తో అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఏ సర్వే నెంబర్లు సమస్యలు వస్తున్నాయో, ఎంతమంది వస్తున్నారు, దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా : గ్రౌండింగ్ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ట్రక్కుల ఇసుక అవసరం అవుతుందో ఎంపీడీవోలు తాసిల్దారులకు నివేదికల అందజేయాలన్నారు. తాసిల్దార్లు మరియు ఏడి మైన్స్ అధికారులు సమన్వయంతో అమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక రవాణాను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణా కు సంబంధించి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

## బడిబాట

రేపటినుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో బడిబాట గ్రామసభలు నిర్వహించి విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని, మధ్యలో బడి మానివేసిన పిల్లల వివరాలు నమోదు చేసి వారి తల్లిదండ్రులతో మాట్లాడి అర్హత కలిగిన తరగతుల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## బక్రీద్ పండగ ఏర్పాట్లు

బక్రీద్ పండగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లే కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందు లు రావద్దని, సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## వన మహోత్సవం

జూలై 1 నుండి ప్రారంభమయ్యే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన ప్రదర్శనలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు మాత్రమే నాటాలని ఆదేశించారు. రాబోయే సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వెదురు సాగు చేసే విధంగా పోడు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**తల్లాడ, జూన్, 05( మహా):** నేడు అనగా కుర్నవల్లి రైతు వేదిక, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, వారి సహకారం తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి – సాగు ఖర్చును తగ్గించండి మరియు అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిదంగా డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి – బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి – పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. మతి పి ఎస్ ఎమ్ ఫణిశ్రీ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పంట మార్పిడిని పాటించండి – సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రసిదులను భద్రపరచండి– కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాల పైన అవగాహన కల్పించారు.

# అమ్మవారి కటాక్షం కొరకు సేవలు చేయాలి



**దమ్మపేట , మహా :** గాయత్రీ అమ్మవారి కరుణా కటాక్షాలు పొందాలంటే ,అమ్మకు అత్యంత ప్రీతికరమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలని గాయత్రీ ఆశ్రమ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రేమ్ సుస్థిర మూర్తీజీ అన్నారు. గురువారం స్థానిక గాయత్రీ ఆశ్రమంలో 24 వ వార్షికోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిపారు. ఈ సందర్భంగా సామూహికంగా యాగాలు జరిపారు. గాయత్రీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురు భక్తులను అలరించాయి. నేషనల్ యోగా విజేత ,వివిద రాష్టాలలో అవార్డులు పొందిన ఒంగోలుకు చెందిన స్నిగ్ధ తన కూచిపూడి నృత్య ప్రదర్శన తో మంత్రముగ్దులయ్యారు.ఆమెను పట్టు దుస్తులతో సత్కరించారు.ఈ సందర్భంగా మూర్తీజీ మాట్లాడుతూ అమ్మవారి కృపను పొందాలంటే సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. మానవ సేవలోనే పరమార్థం దాగి ఉందన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి దారా మల్లి ఖార్జునరావు ,మాజీ సర్పంచ్ దారా యుగంధర్ ,పసుమర్తి రామభద్రరావు ,అత్యం వెంకటేశ్వరరావు , దారా నాగేశ్వరరావు , తదితర భక్తులు పాల్గొన్నారు.

# నేడు రేపాకుల లాలయ్య స్తూప అవిష్కరణ



**కారేపల్లి, మహా:** మాణిక్యరం శాఖ–2 కార్యదర్శి అమరజీవి రేపాకుల లాలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాణిక్యారంలో లాలయ్య స్తూపం ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర తెలిపారు. మాణిక్యారంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో నరేంద్ర మాట్లాడుతూ మాణిక్యారం ప్రాంతంలో ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి లాలయ్య పోరాడారన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. అమరజీవి లాలయ స్థూపాన్ని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పి సోమయ్య లు ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా జరిగే సభకు పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, నాయకులు బొంతు రాంబాబు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, కరపటి సీతారాములు, వీరబాబు, కొండయ్య, శీను పాల్గొన్నారు.



# రైతులను మోసం చేసిన చైర్మన్‌పై ఫిర్యాదుల వెల్లువ

**ఖమ్మం రూరల్, మహా:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అవినీతి మచ్చుతునకలు వెలుగులోకి వస్తున్నాయి. రైతుల అభివృద్ధికి, ఆర్థిక స్వావలంబనకు కీలకంగా ఉన్న సహకార సొసైటీలను కొందరు బాధ్యతలు చేపట్టిన వ్యక్తులే వారి స్వలాభాల కోసమే వాడుకుంటున్నారు. ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని ఏదులాపురం సహకార సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్ పై రైతులు చేసిన ఆరోపణలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ అంశంపై జిల్లా సహకార అధికారి స్పందించి విచారణ ప్రారంభించగా, రైతులు తమ బాధలను అధికారుల ముందుంచారు. ఈ ఘటన పట్ల సహకార రంగాన్ని పునర్ పరిశీలించే అవసరం ఎంత ముఖ్యమో స్పష్టమవుతోంది. ఖమ్మం జిల్లా రూరల్ మండలం ఏదులాపురం సహకార సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్ రైతులను మోసం చేసి అక్రమ రీతిలో లోన్లు పొందినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుల కథనాల ప్రకారం, లక్ష్మణ్ నాయక్ రుణమాఫీ నామంపై రైతుల పేర్లతో సొసైటీ ద్వారా రుణాలు మంజూరు చేయించి, వాటిలో సగానికి పైగా డబ్బు తన వద్దకు తీసుకున్నాడని తెలుతోంది. రైతుల ఫిర్యాదులను విచారించేందుకు జిల్లా సహకార అధికారి గంగాధర్ ఆధ్వర్యంలో విచారణ అధికారి ని. ఉషశ్రీని నియమించారు. గురువారం నాడు రూరల్ మండలంలోని డాక్య తండాకు చెందిన మాలోత్ శ్రీను అధికారిణి ఉషశ్రీకి తన ఫిర్యాదు సమర్పించారు. మాలోత్ శ్రీను అఫిడవిట్ ప్రకారం, బానోత్ మాన్యకు రూ. 1.70 లక్షల లోన్ మంజూరైందని, అయితే లక్ష రూపాయలు మాత్రమే మాన్య చేతికి అందాయని చెప్పారు. ఇలాంటి మోసాలు మరికొందరిపై కూడా జరిపినట్టు ఆరోపణలు ఉన్నాయి. డాక్య తండాకు చెందిన బానోత్ డాక్య నుంచి రూ. 50 వేలు, కాంతమ్మ నుంచి రూ. 70 వేలు లక్ష్మణ్ నాయక్ స్వయంగా తీసుకున్నట్టు బాధితులు చెబుతున్నారు. గుండాల తండాకు చెందిన మరో ముగ్గురు రైతులు సైతం ఇదే విధంగా తనలపై మోసపోయారని విచారణ అధికారిణికి వివరించారు.

# గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సైకు సన్మానం

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలంలో ఇటీవల విధుల్లో చేరిన నూతన ఎస్సై బైరా గోపి ను గిరిజన సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సింగరేణి మండలం చాలా పెద్ద మండలం కనుక అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన కోరారు చిన్న చిన్న సమస్యలు ఉంటే గ్రామాల్లో పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు అజ్మీరా శోభన్ నాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, సీనియర్ నాయకులు ముక్క సీతారాములు పాల్గొన్నారు.






# నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చైర్మన్ అండ్ ఎం డీ. బలరాం సంచలన ప్రకటన

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 05 (మహా):** ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయంతో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరాం సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిల్స్ను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని ,అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంటులలో ప్లాస్టిక్ తో తయారుచేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు స్థానికులు తెలియజేశారని చెప్పారు కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి

**మధిర, మహా:** ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, మధిర రైతు వేదికలో మధిర నియోజకవర్గ వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అందరు ఉద్యోగులు సమయపాలన పాటించా లన్నారు. అన్ని శాఖల వారు విధిగా సమావేశాలు నిర్వహిం చుకొని, పరస్పరం సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమా లకు సంబందించిన పనులను త్వరితగతిన పూర్తిచే యాలన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదా రులకు సకాలంలో అందేలా చూడాల న్నారు.



# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్‌కు కేబినేట్ ఆమోదం

## ముఖ్యమంత్రి రేవంత్‌కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది.

మంత్రి తుమ్మల కృషి....

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర



చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

**యువతకు ఉద్యోగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాది మంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

**దేశ స్థాయిలో ఖ్యాతి...**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి



**వైరా, మహా:** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వైరా మండలం పూసలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా మనకు వచ్చే భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి చట్టం పరిధి మేరకు కృషి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ కు సూచించారు. సాదా బైనామా దరఖాస్తులో భాగంగా లింక్ డాక్యుమెంట్ ఉండాలని, అదే విధంగా సంబంధిత దరఖాస్తులు చట్ట ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసి ఉండాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ముందు క్షేత్ర స్థాయిలో భూమి ఎవరి కబ్జాలో ఉందో పరిశీలిస్తామని అన్నారు. డెస్క్ వర్క్ ద్వారా పూర్తి చేసే దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ హక్కులలో పేరు మార్పు, డబుల్ ఎంట్రీ తొలగింపు వంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచాలి



**ఖమ్మం, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ, ఇందిరా డెయిరీ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నూతనంగా చేపట్టిన ఉపాధ్యాయుల నియామకం, వస్తున్న మార్పుల అంశాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు, టాపర్స్ వివరాలతో వీడియోలు రూపొందించి వివరించాలని, ప్రైవేట్ లో తక్కువగా ఫలితాలు వచ్చినా ఎక్కువగా ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు ఎక్కువగా వస్తున్న మనం ప్రచారం కల్పించుకోవడం లేదని, దీనిపై దృష్టి సారించి ముఖ్యమైన కూడలిలో ప్రభుత్వ స్కూల్ సౌకర్యాలు, ఫలితాలు వివరిస్తూ హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. భవిత సెంటర్ లోని పిల్లల కోసం 7 సీటర్ ఆటో ఏర్పాటు చేయాలని అన్నారు.

# భూ భారతి సర్వే వేగవంతం చేయాలి



**ఎర్రుపాలెం, మహా:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, వైరా ఏరియా ఆసుపత్రి, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అవడానికి వీలులేదని అన్నారు. అనంతరం భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఎర్రుపాలెం మండలం ములుగుమాడు లో సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇంతవరకు జరిగిన సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాద్రి శాస్త్ర విద్యలో నూతన యుగం

## మన్మోహన్ యూనివర్సిటీకి నామకరణం... తుమ్మల విజన్‌కు ఫలితం

## భద్రాద్రి నుంచి భూమి విజ్ఞానానికి దేశ వ్యాప్తి

**ఖమ్మం, మహా:** తెలంగాణ విద్యా రంగ చరిత్రలో విశిష్ట మైలురాయిగా నిలిచే విధంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం గర్వకారణం. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న ఈ ప్రాంతాన్ని జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించే కేంద్రంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ఇది కీలక అడుగు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అహర్నిశలు కృషిచేసిన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖమ్మం, భద్రాద్రి ప్రజలకు నూతన ఆశాకిరణం విరిసింది. ఈ యూనివర్సిటీ వల్ల భవిష్యత్తులో వేలాది మంది యువ శాస్త్రవేత్తలు, మైనింగ్, భూగర్భ, పర్యావరణ శాస్త్రాల్లో నిపుణులుగా తయారవుతారు. అత్యాధునిక కోర్సులు, ఆధునిక వసతులతో, దేశంలోని అతికొద్ది ఉన్న ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఇది రూపుదిద్దుకుంటుండటం విద్యార్థులకు అపూర్వ అవకాశాన్ని అందిస్తోంది. అభివృద్ధికి పునాదిగా నిలిచే ఈ యూనివర్సిటీ భద్రాద్రిని గ్లోబల్ మ్యాప్ పై నిలబెడుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగింది.




### మన్మోహన్ సింగ్ పేరుతో భద్రాద్రికి గౌరవముద్ర

తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి గురువారం ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మాజీ ప్రధాని, ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. విద్యా, పరిశోధన రంగాల్లో ఆయన సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ గా ప్రారంభమై, ప్రస్తుతం విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందుతున్న ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ 300 ఎకరాల్లో విస్తరించి, సహజ వనరులపై ఆధారపడిన అనేక కోర్సులతో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం వెనుక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర కృషి ఉన్న విషయం స్పష్టమే. తమ జిల్లాకు, తమ విద్యార్థుల భవిష్యత్తుకు ఇదొక శకాహరణ నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.

### ప్రపంచ స్థాయిలో ఒక్కడేం ఇప్పుడు మరోటి భారత్‌లో..

ఈ తరహా విశ్వవిద్యాలయం ప్రస్తుతం అమెరికాలో మాత్రమే ఉండగా, ఇప్పుడు భారత్‌లో రెండోది భద్రాద్రిలో ఏర్పాటు కావడం గర్వకారణం. సహజ వనరుల అధ్యయనానికి, భవిష్యత్తు భూగర్భ శాస్త్రవేత్తల తయారీకి, పరిశోధనలకు ఇది ఒక గొప్ప వేదికగా మారబోతోంది. ఈ యూనివర్సిటీలో బీఎస్సీ, ఎంఎస్సీ, పీహెచ్.డీ స్థాయిలో జియాలజీ, జియో ఫిజిక్స్, జియో కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ వంటి కోర్సులు అందుబాటులోకి రాబోతున్నాయి. ఇప్పటికే మైనింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులతో 780 సీట్ల పరిధిలో విద్యను అందిస్తున్న విశ్వవిద్యాలయం, త్వరలో లక్షలాది మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధిని కల్పించనుంది.

### తుమ్మలకి అభినందనలు

ఈ విజయం వెనుక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర శ్రమ, దృఢ సంకల్పం ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి కంకణం కట్టుకున్న ఆయన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విద్య, పరిశోధన కేంద్రంగా మారుస్తూ ఉన్నారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మారుస్తూ, అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేపట్టడంలో కీలక పాత్ర పోషించారు.అపర చాణక్యుడిగా పేరొందిన తుమ్మల, భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి, విద్యారంగాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న నేతగా ప్రజల్లో విశ్వాసం సంపాదించారు. ముఖ్యమంత్రి, మంత్రివర్గాన్ని ఒప్పించి ఈ చారిత్రక నిర్ణయం తీసుకునేలా చేయడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు.

### ప్రగతి దిశగా భద్రాద్రి...

భద్రాద్రి కొత్తగూడెం ఖనిజ సంపదతో ప్రసిద్ధి పొందిన జిల్లా. బొగ్గు, ఇనుము, డోలొమైట్, లైమ్ స్టోన్ వంటి విలువైన ఖనిజాలు ఇక్కడ సమృద్ధిగా ఉన్నాయి. 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం నిర్మాణం జరుగుతుండగా, సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, ఫెరో అలాయ్స్, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ బోర్డ్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. రోడ్డు, రైలు, గోదావరి నదీ ప్రవాహం, భవిష్యత్తులో వృద్ధి చెందే విమానాశ్రయ ప్రతిపాదన... ఇవన్నీ భద్రాద్రిని పరిశోధనల హబ్ గా, విద్య కేంద్రంగా మార్చేందుకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి.

### విద్యలో వినూత్న అడుగులు...

భద్రాద్రిలో ఏర్పాటు కానున్న మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రం విద్యా రంగానికి కొత్త దిక్సూచి అవుతుంది. పరిశోధనలు, ఉపాధి అవకాశాలు, జాతీయ స్థాయి గుర్తింపు - ఇవన్నీ కలిపి ఇది ఒక శాస్త్ర విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది. భవిష్యత్ అవసరాలను తీర్చగలిగే, ప్రపంచ స్థాయిలో పోటీపడగలిగే శాస్త్రవేత్తలు ఇక్కడి నుంచే తయారవుతారు

# రైతుజీవితాన్ని దండగ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పువ్వాడ అజయ్ తీవ్ర వ్యాఖ్యలు
- చిమ్మపుడిలో రైతు ఆత్మహత్యపై మండిపడ్డ మాజీ మంత్రి
- రైతు కుటుంబానికి పరామర్శ, 10వేల ఆర్థిక సహాయం



**ఖమ్మం, మహా:** రైతు సంక్షేమం పేరుతో మభ్యపెట్టి చివరికి రైతు కుటుంబాలనే బలి తీసుకుంటున్న ప్రభుత్వం వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు మాజీ మంత్రి డాక్టర్ పువ్వాడ అజయ్ కుమార్. ఇటీవల అప్పుల భారం తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డ పరిమిశెట్టి వీరబాబు అనే రైతు కుటుంబాన్ని గురువారం ఆయన సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా రైతు వీరబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన, బాధిత కుటుంబానికి తనవంతు సాయంగా 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన పువ్వాడ అజయ్, 'రైతులకు మద్దతుగా ఉంటామని, భరోసా ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... వాస్తవానికి మాత్రం పూర్తిగా విఫలమైంది. రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసా అన్నీ కేవలం మాటలకే పరిమితమై, ఆచరణలో మాత్రం రైతులను నిరాశలోకి నెట్టేస్తోంది. వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఆర్ పాలన తర్వాత, ఇప్పుడు అది దండగ అయిందని చెబుతున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరమని వ్యాఖ్యానించిన ఆయన, ఇంకా ఎంతమంది రైతులు బలయ్యాక స్పందిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రైతు కుటుంబాల్లో కన్నీటి కథలు రోజూ వింటున్నా ప్రభుత్వం మాత్రం చలించటం లేదు. రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి. రైతు బీమా పునరుద్ధరించాలి. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి' అంటూ డిమాండ్ చేశారు. 'రాష్ట్రంలో గిట్టుబాటు ధరలు లేకపోవడం, మద్దతు ధరల కోసం రైతులు వారం వారం ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిన తరుణంలో, ఈ ప్రభుత్వం ఆత్మహత్యలు పెరగడానికి కారణమవుతోంది. అధికారంలోకి రావడమే లక్ష్యంగా అబద్ధపు హామీలిచ్చి, ఇప్పుడు అవి నెరవేర్చక ప్రజలను మోసం చేస్తున్నారు' అని పువ్వాడ విమర్శలు గుప్పించారు.వచ్చే రోజుల్లో ఈ విధానాలపై ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరముందని పువ్వాడ అన్నారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్రతి రైతు, ప్రతి కుటుంబం తన ఓటుతో గుణపాఠం చెప్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భూక్యా లక్ష్మణ్ నాయక్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొంతు సత్యనారాయణ, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, మోతరపు సుధాకర్, నాయకులు గొర్రె శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, విజయ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో రోడ్డు ప్రమాదం: తండ్రీకొడుకు దుర్మరణం

**ఖమ్మం క్రైమ్, మహా:** ఖమ్మం నగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు దుర్మరణం చెందారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని దుబ్బతండకు చెందిన సర్పంచ్ అజ్మీరా బాల్యా తన కుమారుడు అజ్మీరా సాయికుమార్‌తో కలిసి ద్విచక్రవాహనంపై ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు మీదుగా ప్రయాణించగా, వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ టైర్ల కిందపడి ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. సాయికుమార్ ఖమ్మం నగరంలోని కృష్ణవేణి కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ఖమ్మం నగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జీళ్లచెరువులో ఘోర రోడ్డు ప్రమాదం: యువకుడి మృతి

**కూసుమంచి, మహా:** ఖమ్మం–హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కొత్తగూడెం బూడిదగడ్డబస్తీకి చెందిన మహమ్మద్ ఇబ్రహీం (25) స్విఫ్ట్ డిజైర్ కారులో (టీ 28 ఈఈ 9898) హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తుండగా, మధ్యాహ్నం 3 గంటల సమయంలో జీళ్లచెరువు ఫ్లైఓవర్ వద్ద కారును సినీ పక్కీలో డివైడర్‌కు ఢీకొట్టాడు. తీవ్ర వేగంతో వెళ్తున్న కారు పల్టీలు కొడుతూ సుమారు 300 మీటర్లు దూరం వెళ్లి కుప్పకూలింది. ఈ ప్రమాదంలో కారులో నుంచి బయటకు ఎగిరిన ఇబ్రహీం తలకు తీవ్రగాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది 1033 వాహనంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.